www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

UDYAM - TS-25-0027265

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియోజకవర్గాలలో పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించవలసిన నెం.

944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 45 | ఆదివారము | 18 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04

# తెలంగాణకు మరో మణిహారం

## రింగ్ రైల్‌తో ఈజీ ట్రాన్స్‌పోర్టేషన్

- కేంద్రానికి ప్రభుత్వం ప్రతిపాదనలు
- గేమ్‌చేంజర్‌గా మారనున్న కొత్త రైలుమార్గం
- 10 జిల్లాలకు మెరుగుకానున్న రవాణా
- సరుకుల రవాణాకు సరికొత్త మార్గం
- వ్యవసాయ ఉత్పత్తుల తరలింపుకు ఊతం
- సికింద్రాబాద్ స్టేసన్‌పై తగ్గనున్న భారం
- శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్లలో అభివృద్ధి
- ఎక్కడా లేనటువంటి రవాణా తెలంగాణకు సొంతం
- ప్రపంచస్థాయి నగరంగా హైదరాబాద్ మారే చాన్స్



2

తొలిఅడుగు, హైదరాబాద్ : కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక.. ప్రధాని మోదీ సర్కారు రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో అనేక జాతీయ రహదారులను కేంద్రం నిర్మిస్తోంది. ఇంకా నిర్మాణంలో అనేక రహదారులున్నాయి. ఇక.. రైలు మార్గాల విస్తరణ కూడా వేగవంతంగా కొనసాగుతోంది. తెలంగాణలో కూడా రహదారులు, రైలు మార్గాల విస్తరణ జరుగుతోంది. తాజాగా. హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు తెరమీదకు వచ్చింది. దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా ఇది గుర్తింపు పొందింది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు రైలు మార్గాలతో రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టు అనుసంధానం కానుంది. ఈ సరికొత్త ప్రాజెక్టుతో రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది.

## ప్రభుత్వానికి అందిన కుల గణన సర్వే నివేదిక

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే – 2024 పై ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ తమ అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సర్వే పూర్తి శాస్త్రీయంగా, విశ్వస నీయంగా కొనసాగించబడిందని కమిటీ అభిప్రాయపడింది. దేశానికి రోల్ మోడల్ గా నిలిచే సర్వేగా ఇది చారిత్రాత్మకంగా నిలుస్తుందని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.

2



## మద్యం స్కాంలో తొలి ఛార్జిషీట్



3

తొలి అడుగు విజయవాడ : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందని ఆరోపిస్తున్న మద్యం కుంభకోణంలో సీఐడీ సిట్ అధికారులు ఇవాళ తొలి ఛార్జిషీట్ దాఖలు చేశారు. మద్యం స్కాం ఎలా జరిగింది ?నిందితులు ఎవరు ? సాక్షులెవరు ? ఇతర వివరాలతో మొత్తం 300 పేజీల అభియోగపత్రాన్ని కోర్టులో ఇవాళ దాఖలు చేశారు.

## రెండో రోజూ అదే దంచుడు.. మునకలో పలు కాలనీలు !



2

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో కూడా వరుసగా రెండో రోజు వరుణుడి ప్రభావం కొనసాగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా... పలు కాలనీలు నీట మునిగాయి. ఈ వర్షం కారణంగా రోడ్లు, ఫ్లైఓవర్లు జలమయం కావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

## అల్లూరి ఏజెన్సీలో హత్యల కలకలం

## అమ్మానాన్నను నరికేశాడు

తొలి అడుగు మారేడుమిల్లి : మారేడుమిల్లి రోజువారీ ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదనే అక్కసుతో అమ్మానాన్నను అతి కిరాతకంగా ఓ కొడుకు గొడ్డలితో నరికి చంపిన ఘటన సభ్య సమాజాన్ని కలవర పెట్టింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం చౌడకోట పంచాయతీ పరిధిలోని తుర్రవాడ గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది.

3



## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# సెయింట్ థామస్ హైస్కూల్

- స్కూల్ వ్యాన్ లో పరిమితిని మించి 80 మంది విద్యార్థులను ఎక్కించిన స్కూల్ యాజమాన్యం
- అతివేగం తో వ్యాను ను నడిపిన డ్రైవర్
- ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్న విద్యార్థులు
- కూతవేటు దురంలో ఉన్న పట్టించుకోని రోడ్డు రవాణా శాఖ అధికారి
- స్కూల్ బస్సు ఇన్స్యూరెన్స్ ముగిసిన పట్టించుకోని ఆర్ టి ఏ అధికారులు
- మండల విద్యాశాఖ అధికారికి ఇవన్నీ కనిపి స్తలెవా అని పలువురి తలితండ్రుల ఆగ్రహం
- చిన్న చిన్న పిల్లలతో ప్రయాణిస్తున్న స్కూల్ బస్సు ని అపి విద్యార్థులను రక్షించిన విద్యార్థి సంఘాల నాయకులూ
- ఇకనైనా మండల విద్యాశాక, ఆర్ టి ఏ అధికారులు కళ్ళు తెరిచేనా..?




4

తొలి అడుగు జమ్మికుంట: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ని ప్రవేట్ స్కూల్స్ ఆగడాలకు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి.మండల విద్యశాఖ అధికారి నిర్లక్ష్య ధోరణితో యధేశ్చగా ఇష్టారాజ్యంగా నడుపుతూ లక్షల ఫిజులను వసూళ్లు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలు ఆడుతున్నారు . మొన్నటికి మొన్న తొలి అడుగు



# తెలంగాణకు మరో మణిహారం
# రింగ్ రైల్‌తో ఈజీ ట్రాన్స్‌పోర్టేషన్

మొదటి పేజి తరువాయి

**అసలేంటీ రింగ్ రైలు ప్రాజెక్టు?**

హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థను మార్చివేయనున్న ఒక గేమ్-చేంజర్. 536-564 కిలోమీటర్ల పొడవైన రైలు మార్గం, సికింద్రాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, మెదక్, ముంబై, వికారాబాద్ వంటి ఆరు కీలక రైలు మార్గాలతో అనుసంధానం కానుంది. దేశంలోనే మొట్టమొదటి రింగ్ రైలు ప్రాజెక్టుగా, ఇది హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు, చుట్టుపక్కల జిల్లాలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది.

**ప్రాంతీయ అనుసంధానం..**

ఈ ప్రాజెక్టు 8-10 జిల్లాలను (మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి) కలుపుతూ, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణంతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఇది స్థానిక వ్యవసాయ, వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలను బలపరుస్తుంది, వరి, మొక్కజొన్న, పత్తి, పసుపు వంటి వ్యవసాయ దిగుబడులకు మార్కెటింగ్‌కు ఊతమిచ్చే అవకాశం ఉంది. ఈ రైలు మార్గం ప్రధానంగా గూడ్స్ రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్లగుండా వెళ్లకుండా ఇతర రూట్లలోకి మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఈ స్టేషన్లపై ఒత్తిడి తగ్గి, సరుకు రవాణా సమర్థత పెరుగుతుంది. సిమెంట్, క్లింకర్ వంటి పరిశ్రమలకు ఈ మార్గం ఒక వరంగా మారనుంది.

**మూడు ఎలైన్‌మెంట్లతో ఆప్షన్లు..**

దక్షిణ మధ్య రైల్వే మూడు ఎలైన్మెంట్ ఆప్షన్లను ప్రతిపాదించింది, వీటిలో ఆప్షన్-2 జనగామ, కామారెడ్డి జిల్లాలను కూడా కలుపుతుంది. ఈ ఆప్షన్లు వివిధ జిల్లాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. తుది ఎలైన్‌మెంట్ ఖరారు కోసం విశ్లేషణ జరుగుతోంది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని రద్దీని తగ్గించడంతో పాటు, రీజనల్ రింగ్ రోడ్‌తో సమన్వయంతో కొత్త శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది రాష్ట్రంలోని సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తూ, హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా మరింత బలోపేతం చేస్తుంది.



# ప్రభుత్వానికి అందిన కుల గణన సర్వే నివేదిక

మొదటి పేజి తరువాయి

**ముఖ్యమంత్రి చేతికి 300 పేజీల నివేదిక**

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీహెచ్ఆర్డీ) లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణుల కమిటీ సభ్యులు 300 పేజీల నివేదికను అందజేసింది.

**మంత్రివర్గంలో చర్చించి తదుపరి నిర్ణయాలు..**

నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని సూచనలను మంత్రివర్గంలో చర్చించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయానికి ఈ సర్వే దోహదం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పట్టణ, గ్రామీణ వ్యత్యాసాలు, వాటి కారణాలను విశ్లేషించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని కోరారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నిపుణుల కమిటీ సభ్యులు**

వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డితో పాటు వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

సర్వే ఫలితాలు – రాష్ట్రంలో జనాభా కులరీతిగా

జనాభా కుల వర్గాల విభజన

**ఎస్సీలు: 61,91,294 (17.42%)**
**ఎస్టీలు: 37,08,408 (10.43%)**
**బీసీలు: 2,00,37,668 (56.36%)**
**ఇతరులు: 56,13,389 (15.89%)**

సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. వీటిలో 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది వివరాలు నమోదు చేసుకున్నారు. కమిటీ నివేదిక సిఫారసులు అమలులోకి వస్తే సామాజిక న్యాయం మరింత బలపడుతుందని, వెనుకబడిన వర్గాల సాధికారతకు తోడ్పడుతుందని సమీకృతంగా కమిటీ అభిప్రాయపడింది.

### రెండో రోజూ అదే దంచుడు..
# మునకలో పలు కాలనీలు !

మొదటి పేజి తరువాయి

శనివారం మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లో వర్షం ప్రారంభమైంది. బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, బేగంపేట, మారేడుపల్లి సహా నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కొనసాగుతోంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాలకు శనివారం కూడా వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

**జిల్లాల వారీగా వర్ష హెచ్చరికలు**

భారీ వర్ష సూచన నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైద రాబాద్, మేడ ్చల్ మ ల్కాజిగిరి, ర ంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అదే సమయంలోఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఉరుములతో కూడిన వర్షాలు, గంటకు 40 కి.మీ.ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలలో కూడా వర్షాలు పడవచ్చని తెలిపారు.

**ఆదివారం వర్షాలు**

తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలలో ఆదివారం కూడా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలుకురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.





### టేకుర్తి మోడల్ స్కూల్లో
## ఘనంగా ఆషాడ మాస బోనాలు మరియు గోరింటాకు పండుగ

తొలి అడుగు ఇల్లంతకుంట / టేకుర్తి : మోడల్ స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు మరియు గోరింటాకు పండుగ. ఆషాడ మాసం పురస్కరించుకొని తెలంగాణలో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా టేకుర్తి మోడల్ స్కూల్లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లలందరూ బెల్లము, పసుపు కలిపిన బోనపు అన్నమును తయారుచేసి దీపములు వెలిగించి మోడల్ స్కూల్లో బోనం ఎత్తుకొని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ ఊరేగింపుగా టేకుర్తిలో ఉన్నటువంటి పెద్దమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని అమ్మవారికి బోనము నైవేద్యంగా నివేదించడం జరిగింది. అదేవిధంగా ఆషాడ మాసం సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినిలు కలిసి గోరింటాకు చేతులకు పెట్టుకొని ఆనందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఐలయ్య తిరుపతిరెడ్డి అప్పల అశోక్ పద్మజ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## బీసీలలో చైతన్యం నింపుతూ సిద్దిపేటలో మేధావులను కలిసిన మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు కటకం నర్సింగ్

చిన్నకోడూర్ తొలి అడుగు : మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు కటకం నర్సింగ్ గ్రామపాటలో భాగంగా రెండో విడత లో భాగంగా ఆగస్టు మూడో తారీఖున జరిగేటువంటి గ్రామ జెండా కార్యక్రమానికి నర్సాపూర్ గజ్వేల్ సిద్దిపేటలో అనేకమంది కార్యకర్తలను శ్రేయోభిలాషులను కలుస్తూ బీసీలలో చైతన్యం తీసుకురావాలని అటువంటి ఆలోచనలు భాగంగా శనివారం నాడు సిద్దిపేటలో వారితో కుల సంఘాలతో మేధావులతో చాలామందితో మాట్లాడి ఆగస్టు మూడో తారీఖున జరిగేటువంటి జెండా కార్యక్రమంలో పాల్గొని బీసీలలో నిద్రాణమై ఉన్నటువంటి అచేతనమైనటువంటి ఒక ఆలోచనను చైతన్యంగా తీసుకొచ్చి సమాజాన్ని చేతనం చేసేటువంటి విధంగా తయారు కావాలని అందర్నీ ఆరోజు గ్రామ గ్రామాన జెండా ఎగరవేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు, లగిశెట్టి సాయి బాబా అడ్వకేట్, సుంచు శ్రీనివాస్ నేత, అంజి రజక, వడ్డేపల్లి దశరథ ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.



www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## మద్యం స్కాంలో తొలి ఛార్జిషీట్

మొదటి పేజీ తరువాయి

వైసీపీ హయాంలో జరిగినట్లుగా చెప్తున్న మద్యం స్కాం విలువ రూ.3500 కోట్లుగా అధికార కూటమి ఆరోపిస్తున్న నేపథ్యంలో 62 కోట్ల మొత్తాన్ని ఇప్పటివరకూ సీజ్ చేసినట్లు ఛార్జిషీట్ లో పేర్కొన్నారు. 100కు పైగా ఫోరెన్సిక్ నివేదికలు ఇందులో పొందుపర్చినట్లు తెలుస్తోంది. ఈ కేసులో 268 మంది సాక్ష్యుల్ని విచారించినట్లు సీఐడీ సిట్ తెలిపింది. అలాగే ఈ కేసులో డబ్బు ఎవరెవరి నుంచి చేతులు మారిందనే అంశాల్ని ప్రాధమికంగా వెల్లడించినట్లు తెలుస్తోంది.

**ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్**

మరోవైపు మద్యం స్కాంలో ఏ4గా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నిన్న సుప్రీంకోర్టులో ఊరట లభించకపోవడంతో ఇవాళ నేరుగా విజయవాడ వచ్చి సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. ఆయన్ను ఐదు గంటల పాటు అధికారులు విచారించారు. ఇందులో మిథున్ రెడ్డి పాత్రపై ముందుగా సిద్ధం చేసిన ప్రశ్నలనే అడిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా షెల్ కంపెనీల నుంచి అంతిమ లబ్దిదారుకు స్కాం సొమ్ము ఎలా చేర్చారన్న దానిపై మిథున్ రెడ్డిని ప్రశ్నించారు. దీనికి మిథున్ రెడ్డి సమాధానాలు రాబట్టుకున్న సీఐడీ.. విచారణ ముగించిన అనంతరం మిథున్ ను అరెస్ట్ చేశారు.. కాగా , మరో 20 రోజుల్లో రెండో ఛార్జిషీట్ దాఖలు చేస్తామని కోర్టుకు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో రెండో ఛార్జిషీట్ లో మిథున్ రెడ్డి పేరు ఉండే అవకాశం ఉంది. ఆ లోపు మిథున్ రెడ్డిని విచారించి అరెస్టు చేసే అవకాశాలున్నాయి.



## అల్లూరి ఏజెన్సీలో హత్యల కలకలం
## అమ్మానాన్నను నరికేశాడు



మొదటి పేజీ తరువాయి

వివరాలు ఇలా ఉన్నాయి. అందాల సన్యాసిరెడ్డి (56), అందాల బోడమ్మ (53 ) గిరిజన దంపతులు కొండపోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఊరికి దూరంగా ఉన్న తుర్రం కొండ చేను వద్ద నివాసం ఏర్పాటు చేసుకొన్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. రోజువారి జీవనశైలిలో భాగంగా కొండపోడు వ్యవసాయం ముగించుకుని చేనుపాక వద్ద ఉండగా కొడుకు అందాల మల్లి రెడ్డి తన అవసరాలు నిమిత్తం డబ్బులు ఇవ్వడం లేదని శుక్రవారం సాయంత్రం తగాదా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు అందాల సన్యాసిరెడ్డి (56), అందాల బోడమ్మ (53)లను మల్లి రెడ్డి అర్ధరాత్రి అతి కిరాతకంగా గొడ్డలితో నరికివేశాడు. అమ్మానాన్న ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. తెల్లవారు జామున తుర్రవాడ గ్రామస్తులకు ఈ విషయం తెలిసింది. ఘటనా స్థలికి చేరుకున్నారు. మల్లి రెడ్డి గత కొన్నాళ్లుగా మతిస్థిమితం లేక తిరుగుతున్నాడని గ్రామస్తులు తెలిపారు. మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. మారేడుమిల్లి ఎస్ఐ శ్రీనివాస్ రావు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలు నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన తెలుగు యువత అధ్యక్షుడు

తొలిఅడుగు దేవీపట్నం : దేవీపట్నం టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు లంక హరి బాబు పోలవరం ప్రాజెక్టులో ముంపుకి గురైన దేవిపట్నం మండలం 44 గ్రామాలు పలు సమస్యలు విజయవాడలో నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. లంక హరిబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వల్ల నలభై నాలుగు గ్రామాలు సర్వం కోల్పోయామని గోకవరంలో 9 ఎకరాల ల్యాండ్ సమస్య పరిష్కరించాలని 18 సంవత్సరాలు నిండిన వారికి కటౌట్ డేటు లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని గత 5 సంవత్సరాలుగా నిర్వాసితులు అద్దె ఇళ్లల్లో ఉంటున్నారని వాళ్లకి ఇల్లు అద్దెలు చెల్లించాలని అలాగే భూమికి డబ్బులు చెల్లించాలని నిర్వాసితులు సొంతూరు నుండి వేరే ఊర్లో ఉండడంతో ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని ఉపాధి కోసం ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని నిర్వాసితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని 1200 ఆర్జీలు అనహురుగ ఉన్నారని వారిని అర్హులుగా గుర్తించాలని టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు లంక హరిబాబు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రాయుడు కు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నిర్వాసితులు సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్య పరిష్కరిస్తానన్నారు.



### మరోమారు ఉదారత చాటుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి
## అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి తొలి అడుగు : వెల్గటూర్ మండల కేంద్రంలో పెద్ద వాగు వద్ద రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాలతో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప గుడి నిర్మాణానికి మరోసారి వెన్నుదన్నుగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు మంత్రి...ప్రత్యక్షంగా,పరోక్షంగా, వస్తు సామాగ్రి రూపేనా వెల కట్టలేని సహాయ సహకారాలు అందించడమే కాకుండా.. నగదు రూపేనా గతంలోనే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించినప్పటికీ,నేడు మరో నాలుగు లక్షల రూపాయలు గుడి నిర్మాణానికి విరాళంగా మొత్తం నగదుగా 5 లక్షల రూపాయలు నిర్మాణ కమిటీకి అందజేసి మరోమారు తన గొప్ప మనసును చాటుకున్నారు..గుడి నిర్మాణంలో రాజకీయాలకు,పార్టీలకు తావు ఉండకూడదని,అందరూ ఐక్యమత్యంతో గుడి నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెలగటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ గౌడ్, మెరుగు నరేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ సుధారామస్వామి, గుమ్ముల వెంకటేష్,జూపాక ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్,కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటస్వామి,వనపర్తి గిరిధర్, గెల్లు శ్రీనివాస్,రమేష్ ఎనగందుల నరేష్,మూగల రాజశేఖర్,గుమ్ముల అజయ్,మేడి మల్లేష్,రవి,గాజుల విజయ్,రేగొండ నర్సయ్య,లకుమల్ల దేవయ్య,మ్యకల సంతోష్,ముచ్చర్ల తిరుపతి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పెద్ది శ్రీనివాస్,తిప్పర్తి చంద్రమౌళి,సంకోజు నరేష్, బోడకుంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### మార్కాపురం బస్టాండ్‌లో క్యాంటీన్ ధరలపై కలెక్టర్ సీరియస్
## అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ తమీమ్ అన్సారీయా

తొలి అడుగు ప్రకాశం : జిల్లా మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం కలెక్టర్ డాక్టర్ తమీమ్ అన్సారీయా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయనతో పాటు సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ కూడా ఉన్నారు.తనిఖీల సందర్భంగా బస్టాండ్ పరిసరాలలో శుభ్రత ప్రయాణికులకు సరైన సౌకర్యాలు లేకపోవడం చూసి కలెక్టర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా క్యాంటీన్లలో అధిక ధరలు వసూలు చేస్తున్న విషయాన్ని గమనించి, క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్లు నిబంధనలను పాటించడం లేదని వ్యాఖ్యానించిన కలెక్టర్, అధికారుల నిర్లక్ష్యాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు మెరుగైన సేవలు అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలు
### -మోషన్ ఒలింపియాడ్ స్కూల్, చందానగర్

తొలిఅడుగు లింగంపల్లి: చందానగర్‌లోని మోషన్ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో మరియు సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో విద్యార్థులు పోతురాజు, మహాకాళి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ దుస్తుల్లో పరిమళించిన విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ శ్రీ ఉదయ్ రెడ్డి గారు ముఖ్య అతిథి గా విచ్చేశారు, తెలంగాణ లో బోనాల పండుగ యొక్క విశిష్టత గురించి ప్రసంగించారు, పిల్లలను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ సునీత గారు బోనాల పండుగ గురించి వివరంగా వివరిస్తూ, ఇది మన పూర్వీకుల ఆచారాలను తెలియజేసే గొప్ప వేడుక అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై పిల్లల ప్రతిభను మెచ్చుకున్నారు. బోనాల వేడుకలు స్కూల్ వాతావరణాన్ని ఓ ఆధ్యాత్మిక మహోత్సవంగా మార్చాయి



## స్కూల్ భవనం పైనుంచి పడి పదో తరగతి విద్యార్థి మృతి



తొలిఅడుగు మియాపూర్ : మియాపూర్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న సెయింట్ మార్టిన్ స్కూల్‌లో విషాదం చోటుచేసుకుంది. పాఠశాల భవనం నాలుగో అంతస్తు పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి పదో తరగతి చదువుతున్న రిజ్వాన్ (15) అనే విద్యార్థి మృతి చెందాడు.ఈ సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. పాఠశాల భవనం పైనుంచి కిందపడిన రిజ్వాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ ఘటనతో పాఠశాల యాజమాన్యం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ సంఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం ఎలా జరిగింది, ఎవరైనా నిర్లక్ష్యం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. విద్యార్థి మృతికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# సెయింట్ థామస్ హైస్కూల్

- స్కూల్ వ్యాన్ లో పరిమితిని మించి 80 మంది విద్యార్థులను ఎక్కించిన స్కూల్ యాజమాన్యం
- అతివేగం తో వ్యాను ను నడిపిన డ్రైవర్
- ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్న విద్యార్థులు
- కూతవేటు దురంలో ఉన్న పట్టించుకోని రోడ్డు రవాణా శాఖ అధికారి
- స్కూల్ బస్సు ఇన్సూరెన్స్ ముగిసిన పట్టించుకోని ఆర్ టి ఏ అధికారులు
- మండల విద్యాశాఖ అధికారికి ఇవన్నీ కనిపి స్తలెవా అని పలువురి తలితండ్రుల ఆగ్రహం
- చిన్న చిన్న పిల్లలతో ప్రయాణిస్తున్న స్కూల్ బస్సు ని అపి విద్యార్థులను రక్షించిన విద్యార్థి సంఘాల నాయకులూ
- ఇకనైనా మండల విద్యాశాక, ఆర్ టి ఏ అధికారులు కళ్ళు తెరిచేనా..?







తొలిఅడుగు జమ్మికుంట : కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ని ప్రవేట్ స్కూల్స్ ఆగడాలకు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి.మండల విద్యశాఖ అధికారి నిర్లక్ష్య ధోరణితో యధేశ్చగా ఇష్టారాజ్యంగా నడుపుతూ లక్షల ఫిజులను వసూళ్లు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలు ఆడుతున్నారు . మొన్నటికి మొన్న తొలి అడుగు దినపత్రిక ప్రతినిధి అనుమతులు లేని పాఠశాలను నడిపిస్తున్న పూర్తి ఆధారాలతో మండల విద్య శాఖ అధికారికి అందించిన ఎలాంటి చెర్యలు తీసుకున్న పాపానపోలే . నేడు జమ్మికుంట పట్టణంలోని సెయింట్ థామస్ హై స్కూల్ కు సంబంధించిన స్కూల్ బస్సు లో పరిమితిని మించి విద్యార్థులను దాదాపు 85 మంది విద్యార్థులను బస్సులో ఎక్కించి ప్రయాణిస్తున్న బస్సు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతున్న డ్రైవర్ ను జమ్మికుంట పట్టణంలో ని కొత్తపల్లి లో పలు విద్యార్థి సంగాల నాయకులూ అపి విద్యార్థుల ప్రాణాలను రక్షించారు . విద్యార్థి నాయకులూ అమ్మ వెంకటేష్ మరియు గట్టు సాయి రామ్,సాయి విద్యార్థులని పూర్తి వివరాలను అడిగి తెలుసుకునే క్రమంలో విద్యార్థులు భోరున వాళ్ళ బాధలను విద్యార్థి సంఘ నాయకులతో రోజు ఇదే పరిస్థితి ఒక్కొక్క రోజు 90 ,95 మంది ఎక్కిస్తారు , మాకు అస్సలు ఊపిరి ఆడట్లేదు అని డ్రైవర్ అతివేగంగా నడపడం వాళ్ళ తలలకు చేతులకు దెబ్బలు కూడా తాకుతాయి అని క్రాసింగ్ ల వద్ద ఐతే ఒక్కరి మీద ఒక్కరం పడిపోతాం అని విన్నవించుకున్నారు.తక్షణమే విద్యార్థి సంఘ నాయకులు వెంకటేష్, సాయి రామ్ వాహన పాత్రలను తనికి చేయగా వాహనానికి ఇన్స్యూరెన్స్ ముగించి 35 రోజులు గడుస్తుంది అని , ఒకవేళ ప్రమాదానికి గనుక గురైతే పరిస్థితి ఏంది అని అసలు హుజురాబాద్ యూనిట్ ఆఫీస్ ఆర్ టి ఏ అధికారి కి ఇవన్నీ కని పిస్తలేవా అని అసలు ప్రభుత్వ అధికారులు విధులను సక్రమంగా ఎందుకు నిర్వహి స్తలేరు చిన్న చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటలు అడ్డుతున్న ప్రవైట్ విద్యాసంస్థల మీద చెర్యలు ఎందుకు తీసుకుంటలేదు విద్యాశాక అధికారి , మరి ప్రభుత్వ జిత భత్యాలతో పదవులను అనుభవిస్తున్న అధికారులవల్ల అభం శుభం తెలియని విద్యార్థులు ప్రాణాలకే ముప్పువుందని విద్యార్థిసంఘ నాయకులూ ఆగ్రహం వ్యక్తం చేసారు . అమ్మ వెంకటేష్ , గట్టు సాయి రామ్ మీడియాతో మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వున్నా అన్ని ప్రవేట్ పాఠశాల ల మీద తనిఖీలు చేయాలనీ , పాఠశాలల బుస్సులను రోడ్డు రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని సరైన పాత్రలు లేని బస్సులను సీజ్ చేయాలనీ అధికారులకు హెచ్చరికలు జారీచేశారు , లేని యెడల జిల్లా కలెక్టర్ ని కలసి సమస్యలను వివరిస్తాం అని మీడియా ద్వారా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు మరియు మండల విద్యాశాఖ అధికారి,రోడ్డు రవాణా శాఖ అధికారులకు తెలిపారు . ఇ కార్యక్రమంలో పలు విద్య సంఘాల నాయకులూ విద్యార్థులు తలితండ్రులు , సామజిక కార్యకర్తలు పాల్గోన్నారు .



జమ్మికుంట పట్టణం లో ప్రవేట్ స్కూల్ ఆగడాలు : కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో చాల వరకు నిభంధనకు విరుద్దంగా పాఠశాలలను నడిపిస్తున్నారు . అసలు ప్రవేట్ పాఠశాలలకు యాజమాన్యాలకు అండ ఎవరు ? జిల్లా విద్య శాఖ అధికారి సహకారం తోనా లేక , మండల విద్య శాఖ అధికారి దైర్యం తోనా ? ఇష్టారాజ్యంగా విద్యాసంస్థలను నడిపి సున్నాబు . జమ్మికుంట పట్టణంలో ప్రవేట్ స్కూల్ యాజ మాన్యాలకు నిరుపేద విద్యార్థులు కుటుంబాలే టార్గెట్ !!లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు , కార్పొరేట్ అని , రంగు రంగుల బ్రోచర్లతో నిరుపేద కుటంబాల విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటం.

## జమ్మికుంట మినీ లేదర్ పార్క్ చర్మ కార్మికుల

# సంఘం నూతన కమిటీ ఎన్నిక

తొలిఅడుగు హుజురాబాద్ జమ్మికుంట : జమ్మికుంట మినీ లెదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు గౌరవ అధ్యక్షులుగా మొలుగూ రాజు, జన్న కొండయ్య అధ్యక్షులుగా రామంచ రాజారాం ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రమేష్ ఉపాధ్యక్షులుగా మారేపల్లి పోశెట్టి గాదపాక భూమయ్య సముద్రాల రవి పులి వీరస్వామి సంయుక్త కార్యదర్శిగా ఈదునూరి సరోజన మంద రాధ మడిపల్లి లక్ష్మి ప్రచార కార్యదర్శిగా ఈదునూరి కిషోర్ కోశాధి కారిగా చిట్యాల మొగిలి ముఖ్య సలహాదారులుగా రాచపల్లి మనేష్ శనిగరపు సంపత్ మారెపల్లి ఎమ్మెలా కార్యవర్గ సభ్యులుగా మడి పల్లి రాజేంద్ర ప్రసాద్ సదిరపు రమేష్ ఇల్లందుల రాజేందర్ మారపల్లి శ్యామ్ రామంచ అనిల్ మారపల్లి శారద కుమ్మరి కల గుల్లి రామయ్య వడ్లూరి రమేష్ మొలుగురి శ్రీనివాస్ వడ్లూరు సతీష్ మొలుగు మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపును

## సద్వినియోగం చేసుకోండి

తొలిఅడుగు హుజురాబాద్ జమ్మికుంట : శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసన ములతో నేడు మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది ఈ అవకాశం జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత మహిళలు వినియోగించు కోవాలని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధానచార్యులు శ్రీ డింగరి హరికృష్ణమా చార్యులు తెలిపారు.(గర్భాశయ ముఖద్వారం మరియు రొమ్ము క్యాన్సర్ కు ఉచిత పరీక్షలు చేయబడును) వికాస తరంగిణి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వికాస్ కో ఆర్డినేటర్స్. ముక్క శివకుమార్ బచ్చు వీరలింగం అంతం రాజిరెడ్డి పుల్లూరి ప్రభాకర్ రావ్ వికాస తరంగిణి సభ్యులు పుల్లూరి శ్రీనివాస్,ఎదులాపురం వెంకటేష్,ఎలవేణి సమ్మయ్య మహిళలు కర్ర రజిత,తిరుమల, ఆశా జ్యోతి, పావని. మరియు భవాని పాల్గొన్నారు.



www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# అనుమతులు నిల్...బయో వెస్ట్ ఫుల్...

- బయోవెస్ట్ తో భద్రం...
- బయో డేంజర్ బెల్స్...
- ఒక వైపు మున్సిపల్ వ్యర్థాలు ...
- మరో వైపు మెడికల్ బయోవెస్ట్...
- సోలిపూర్ గ్రామ సమీపంలో ప్రమాదకరంగా బయో వ్యర్థాల డంపింగ్...
- కుప్పలు తెప్పలుగా మెడికల్ వ్యర్థాల పారబోత...
- రోగాల బారిన పడుతున్న సోలిపూర్ గ్రామస్థులు...
- ఎలాంటి అనుమతులు లేకుండా బయోవేస్ట్ పరిశ్రమ...
- మెడికల్ వ్యర్థాలతో అనర్థం...
- బయో మెడికల్ వ్యర్థాలతో డేంజరే...
- రోజుకు వేల కేజీల వ్యర్థాలు....
- ప్రస్తుతం మున్సిపల్ పరిధిలో ప్లాంట్...
- సోలిపూర్ గ్రామ ప్రజల్లో భయాందోళన...
- పోగుపడే వ్యర్థాల ప్రమాదాలతో కాపాడేది ఎవరని సోలిపూర్ గ్రామస్తులు ఆగ్రహం...








తొలిఅడుగు షాద్ నగర్ : ఆసుపత్రికి వెళితే కనీసం డస్ట్‌బిన్ చూడడానికే చాలా మంది ఇష్టపడరు ఎందుకంటే ఆ డస్ట్‌బిన్లలో ఎటువంటి ప్రమాదకర క్రిములు ఉంటాయోనని భయం.. సిబ్బంది కూడా మాస్క్‌లు వేసి కానీ ఆ వేస్టేజ్‌ను బయట పడేయరు.. ఎందుకంటే ఆ వ్యర్థాలతో అంత ప్రమాదం. కాస్త నిర్లక్ష్యంగా ఉంటే అనారోగ్యం బారిన పడడం ఖాయం.. ఒక డస్ట్ బిన్ గురించి ఇంత ఉంటే వందల కిలోల వ్యర్థల పరిస్థితి ఏమిటి..? అక్కడ రకరకాల వైద్యం చేస్తారు. అవసరమైతే ఆపరేషన్లు చేస్తారు..ఆపరేషన్ చేసిన సమయంలో మనిషిలో ఉన్న వేస్టేజ్ అంతా బయటకు తీసేస్తారు..అంతే కాకుండా ఆపరేషన్ చేసే సమయంలో సిరంజిలు, సూదులు, సెలైన్ బాటిల్స్, ఇంజక్షన్ బాటిల్స్, సిమెంట్ కట్లు తదితరాలు ఉప యోగిస్తారు. దీంతో ఆర్ఎంపీ నుంచి కార్పొరేట్ ఆసుపత్రి వరకూ ప్రతి చోట వ్యర్థాలు ఉంటాయి. ఈ వేస్టేజ్ అంతా ఎక్కడ వేస్తారు..ఇప్పటి వరకూ చాలా మందిని వేధించే ప్రశ్న ఇది..ఈ వేస్టేజ్‌ను ఊళ్లకు దూరంగా ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి మండిస్తారు.ఆ బూడిదను దూరంగా పడేస్తారు. అయితే వీటి నిర్వహణ విషయంలో ఇంత వరకూ ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు లేవు..దీంతో ఎక్కడపడితే అక్కడ బయో మెడికల్ వేస్టేజ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసేస్తున్నారు.. పూర్తిగా వివరాల్లోకి వెళితే.....షాద్ నగర్ పురపాలక పరిధిలోని సోలిపూర్ గ్రామంలో బయో మెడికల్ వ్యర్థాలు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి... దవాఖానల నుంచి తీసుకువచ్చిన మెడికల్, కెమికల్ వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. దవాఖానల నుంచి వ్యర్థాలను సేక రించడానికి వాహనాల్లోనే వాటిని పడేస్తున్నారు... వాటిలో సూదులు, సిరంజిలు, గాయాలకు డ్రెస్సింగ్ చేసిన దూది, స్లైన్ బాటిళ్లు, మూత్రపు పైపులు, మాస్కులు, చేతి గ్లౌజులు ఉన్నాయి. పలు కంపెనీలకు చెందిన వ్యర్థాలను ఇక్కడ డంప్ చేస్తున్నారు. వీటికి నిప్పు పెట్టడంతో విష వాయువులు వెలువడి, భరించలేని దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షం కురిసినప్పుడు వ్యర్థాలు తడిచిపోయి, కలుషిత నీరు భూమిలోకి ఇంకుతున్నదని, దీంతో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని వాపోతున్నారు. పారిశ్రామిక వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ డంపింగ్ చేయరాదు..ఆయా కంపెనీలు, ప్రధాన రహదారుల్లో ఒక గోదాన్ ఏర్పాటు చేసి, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో డంపింగ్ చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సోలిపూర్ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురు అరెస్ట్

తొలి అడుగు షాద్ నగర్ :షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి రవీందర్ రెడ్డి పై జరిగిన అత్యాయత్నం కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్. లక్ష్మీనా రాయణ తెలిపారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన బాల్ రెడ్డి, అతని కుమారులు హరికృష్ణ రెడ్డి, శివ కృష్ణారెడ్డి అలియాస్ కోటిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిం చినట్టు తెలిపారు. గ్రామంలో ఇటీవలే రవీందర్ రెడ్డితో ఘర్షణ పడగా అతను వారిపై ఫిర్యాదు చేయగా పోలీసులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆ మరుసటి రోజు గ్రామంలో బోనాలు ఉండడంతో రవీందర్ రెడ్డి గ్రామానికి వచ్చిన సందర్భంగా అప్పటికే అతనిపై కక్ష పెంచుకున్న శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి బ్లేడుతో రవీందర్ రెడ్డి గొంతును కోశాడు. నిందితులు ముగ్గురు తండ్రి కొడుకులని ఏసిపి తెలిపారు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి లక్ష్మీనా రాయణ తెలిపారు. తదుపరి విచారణ ఇంకా కొనసాగు తుందని ఏసీపీ తెలిపారు..



## కృషి విజ్ఞాన కేంద్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల

తొలిఅడుగు హుజరాబాద్ : హుజరాబాద్ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజరాబాద్ జంతుశాస్త్ర విభాగం వారు జమ్మికుంట లోని కేంద్ర ప్రభుత్వం సంస్థ అయిన ప్రకాశం కృషి విజ్ఞానం కేంద్రంతో ఈ రోజు విద్య మరియు పరిశోధన అంశాలపై పరస్పర అవగాహన ఒప్పందం (ఎం వో యు)కుదుర్చు కున్నాయి ...ఈ ఒప్పందంలో భాగంగా ఈ రెండు సంస్థలు జంతు శాస్త్రానికి సంబంధించిన విద్య ,ప్రయోగ ,క్షేత్ర పర్యటన, పరిశోధన మరియు శిక్షణ అంశాల్లో పరస్పరం సహకారం అందించుకుంటాయని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి మరియు జంతు శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ వకుళాభరణం స్వరూప రాణి ఈ ప్రకటనలో తెలియ జేశారు...ఈరోజు నుండి మూడు సంవత్సరాల పాటు ఈ పరస్పర అవగాహన ఒప్పంద కార్యక్రమాలు రెండు సంస్థల్లో ప్రత్యేకంగా చేపట్టనున్నట్లు డాక్టర్ స్వరూపారాణి తెలియ జేశారు....విద్యార్థుల కు జంతు శాస్త్రానికి సంబంధించిన ప్రయోగాత్మక విద్యను అందించేందుకు ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అలాగే వారి యొక్క పరిశోధనలకు తమ యొక్క సంస్థను వేదికగా ఉపయోగించు కోవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ .వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా తెలియజే శారు....ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్తలు వేణుగోపాల్ ,ప్రభాకర్ ,విజయ్ మరియు కళాశాల తరపున డాక్టర్ స్వరూప రాణి సిబ్బంది పాల్గొన్నారు..

## హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల కాళ్ళు కడిగి నెత్తిల పోసుకున్న వాళ్ళ ఋణం తీరదు

తొలిఅడుగు హుజురాబాద్ జమ్మికుంట : హుజూరాబాద్ బీజేపీ కార్యకర్తలతో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్స మావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... శామీర్ పేట్ బీజేపీ కార్యకర్తలకు అడ్డా.. హుజూరాబాద్.. అనేక త్యాగాలకు అడ్డా.. అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. నేను పదవుల కోసం పార్టీ మారలేదని తెలిపారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ కు నా నిర్ణయాలు మోహమాటం లేకుండా చెప్పానని వివరించారు.గతంలో 6 నెలలు కొట్లాడి హుజూరాబాద్ ఉప ఎన్నికలు నిర్వహించారు. గతంలో హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచిందని ఈటల పేర్కొన్నారు. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని వివరించారు. హుజూరాబాద్ లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారని వెల్లడించారు. కడుపులో కత్తులు పెట్టుకుని రాజకీయం చేయడం మాకు చేతకాదని చెప్పిన ఈటల స్వరాష్ట్రం కోసం ఉద్యమం చేసిన చరిత్ర తనదన్నారు. నాపై గతంలో కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో అబద్ధాల పునాదులపై కొందరు బతు కున్నారని ఆయన వెల్లడించారు. నిజాయితీగా పార్టీ కోసం కష్టపడటం తప్ప మరొకటి తెలియదన్నారు. కేడర్ కు అందబాటులో ఉంటూ అండగా ఉంటానని ఈటల హామీ ఇచ్చారు.ఎనమండ్ల రామస్వామి, ఆకుల పోచయ్య, బోనగిరి ప్రణీత్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళా
### ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తొలిఅడుగు హుజురాబాద్ జమ్మికుంట : బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో తేదీ జూలై 21 2025 సోమవారం రోజున హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఓ ప్రకటనలో తెలిపారు. హుజురాబాద్ నియోజవర్గం లో ఉన్నటువంటి నిరుద్యోగులు టెన్త్, ఇంటర్మీడియట్,డిగ్రీ,పీజీ,బీటెక్, చదువుకున్న ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకోవడం జరుగుతుంది వారు తెలిపారు. అదేరోజు రిక్రూట్మెంట్ కూడా చేయడం జరుగుతుందని, 70 కంపెనీలు 3000 ఉద్యోగాలు తీసుకురావడం జరుగుతుందని, హుజురాబాద్ లో ఉన్నటువంటి యువతి యువకులు నిరుద్యోగులై ఉన్న చదువుకున్న వారి కోసం హుజురాబాద్ ఎమ్మెల్యే ప్రతి ఒక్కరూ ఉద్యోగం చేసుకోవాలని అందుకోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి నిరుద్యోగులు వినియోగిం చుకోవాలని వారు యువతి యువకులను ఈ సందర్భంగా కోరారు. నిరుద్యోగుల తరపున బిఆర్ఎస్వి తరపున ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకోవడం జరుగుతుంది ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని నరేష్ అన్నారు.



# టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

తొలిఅడుగు హుజురాబాద్ జమ్మికుంట : మోదీ కానుక గాటెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ... కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంటలో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి “నరేంద్రమోదీ కానుక” పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సీఎ స్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్ల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ దామెర సుధాకర్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం మరియు టీచర్స్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కోరే రవిందర్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, బుచ్చు శివకుమార్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, దొంతరవేన రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, ఆకుల పోచయ్య, బోనగిరి ప్రణీత్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు



# మేడం మాకు న్యాయం చేయండి.....
# జిల్లా కలెక్టర్ కు రైతు విజ్ఞప్తి

తొలి అడుగు చిన్నకోడూరు : మేడం మాకు న్యాయం చేయండి అని ఒక రైతు ఆవేదనతో జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే చిన్నకోడూరు మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన చాడ మల్లారెడ్డి, చాడ నరసింహారెడ్డి లు ఇద్దరూ తండ్రి కొడుకులు వీరిద్దరికి మండల పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో 33,170,171,197 సర్వే నెంబర్లలో 6.31 గుంటల భూమి ఉందన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మండల సర్వేయర్, డివిజన్ సర్వేయర్, జిల్లా సర్వేయర్లు వచ్చి చుట్టూ హద్దులు ఏర్పాటు చేశారన్నారు. మా చుట్టుపక్కల రైతులకు మా సర్వే నెంబర్లు లో వారికి భూమి లేకున్నా మా నెంబర్ లోనే ఉంటూ మాపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. పలుమార్లు వేసిన పంటను చెడగొడితే వారిపై చిన్నకోడూరు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయ్యాయి అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి. నాకు తగు న్యాయం చేయగలరని రైతు వేడుకుంటున్నారు.



# అతిథి గురుకుల అనాధ ఆశ్రమంలో
# పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో
# అన్నదాన కార్యక్రమం

తొలిఅడుగు జనగామ: జనగామ జిల్లా కేంద్రంలోని అతిథి గురుకుల అనాధ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంకొమరబోయిన కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా జనగామలో సేవా కార్యక్రమంకొమరబోయిన సోమేశ్వర్ కుమారుడు కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలోని అతిథి గురుకుల అనాధ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు పండ్ల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ పుట్టినరోజును చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. వారికి అన్నదానం చేయడం మనసుకు ఎంతో తృప్తినిచ్చింది అని తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పడమటింటి మధు, జోగు భాస్కర్, గుజ్జుల నాలిన్, జోగు ఉదయ్, ముక్క శ్రావణ్, రోహిత్, సాయి, నామాల సిద్ధులు గౌడ్, మను, ఆలకుంట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

తొలిఅడుగు జనగామ: జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని యువత ప్రజలు స్ఫూర్తి దాయకంగా ఈరోజు రక్తదానం చేసిన సభాని శ్రీధర్ కి జనగామ అమ్మ ఫౌండేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు అత్యవసర సమయాల్లో యాక్సిడెంట్ గర్భిణీ స్త్రీలు ఆపరేషన్ నిమిత్తం అత్యవసర సమయాలలో ఆపరేషన్ నిమిత్తం రక్తం జనగామలు అవసరం ఉంటే ఇక్కడ ఎక్కడ దొరకడం లేదు వెళ్తే వరంగల్ లేదా హైదరాబాద్ కు వెళ్లవలసిన అవసరం ఉంది కాబట్టి ఇక్కడ ఉన్న ప్రజలు యువత ప్రజల్లో రక్తదానంపై అవగాహన కల్పిస్తూ పచ్చంద సేవా సంస్థలు ప్రజలు ప్రభుత్వం రక్తదానంపై అవగాహన కల్పించి జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తదానం నిధి ఏర్పాటు లక్ష్యంగా కలిసి రావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.



# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

తొలిఅడుగు కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ :కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామపంచాయతీలో మృతి చెందిన సిరి సాలమ్మ . నామంతపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన జాల లక్ష్మయ్య అన్మాస్ పల్లి గ్రామపంచాయతీ పులేర్ బోర్డ్ తండకు చెందిన జటోత్ దేవుజా కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున మూడు కుటుంబాలకు 15వేల రూపాయలు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు వారి కుటుంబాన్ని పరామర్శించి కడ్తాల్ మండలంలో పేదలకు తమ ట్రస్టు అండగా ఉంటుందని మనోధైర్యాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ ప్రియా రమేష్ వసంత మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు కృష్ణయ్య రాములు రమేష్ మల్లేష్ రాజు మోబిన్ ప్రశాంత్ రవి వెంకటేష్ రమేష్ జానకిరామ్ జాన్యా శ్రీను రమేష్ హరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి
# జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

మణుగూరు తొలిఅడుగు:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వచ్ఛ సర్వేక్షణ్ – 2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకుఉపయోగపడేమొక్కలను నాటాలనిఆదేశించారు. బుధవారం రోజున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శుభ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం నాడు ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పైఅ వ గాహ న కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి–పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుద్ధ్యం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.రానున్న బుధవారం లోపు ప్రతి గ్రామపంచాయతీలో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



### సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# తెలంగాణ క్రీడా సంబరాలు

జనగామ తొలిఅడుగు: సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "తెలంగాణ క్రీడా సంబరాలుజనగామ జిల్లా కేంద్రం, మినీ స్టేడియంలో ఈరోజు సోషల్ వాయిస్ ఫౌండేషన్ తెలంగాణ క్రీడ సంబరాల పేరుతో క్రీడా పోటీలను మంగళంపల్లి రాజు అధ్యక్షతన ప్రారంభించింది. ఈరోజు వాలీబాల్ మరియు త్రో బాల్ పోటీలు నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని జనగామ ప్రజా వైద్యులు డాక్టర్ రాజమౌళి డాక్టర్ ప్రీతి దయాల్ ప్రారంభించి క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదిగి జీవితంలో గొప్ప లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు మరియు పాఠశాల విద్యార్థులు సమయం ఉన్నప్పుడు సెల్ ఫోన్లను పక్కకు పెట్టి క్రీడలకు క్రీడలకు సమయాన్ని కేటాయించాలని తెలిపారు.8 పాఠశాలల విద్యార్థులు పాల్గొని మొదటి విభాగంలో వాలీబాల్ లో సెయింట్ మేరీస్ హై స్కూల్ మరియు త్రోబాల్లో స్కాలర్స్ హై స్కూల్ విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ నాయకులు సుభాష్ ఓయు జెఏసి నాయకులు కరుణాకర్ బిఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్ నల్ల రాహుల్ సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు తుంగ కౌశిక్ బిట్ల చిన్న మునిగే సురేష్ నరసింహ భాస్కర్ శరత్ ప్రవీణ్ రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు..

